ప్రజాశక్తి
శుక్రవారం 14 ఫిబ్రవరి 2025 5 అనంతపురం

సైబర్ నేరాల అవగాహన కార్యక్రమంలో ఏర్పాటు చేసిన పోస్టర్ల పరిశీలిస్తున్న ఎస్పీ, జెఎన్‌టియు విసి తదితరులు

బాలోత్సవానికి వేళాయే..!

ఏర్పాట్లను పరిశీలిస్తున్న బాలోత్సవ కమిటీ నిర్వాహకులు

◆ పిల్లల పండుగకు సర్వం సిద్ధం
◆ లలిత కళా పరిషత్, గిల్డ్‌ఆఫ్ సర్వీస్ స్కూల్ ముస్తాబు
◆ అన్ని ఏర్పాట్లూ పూర్తి : షమీమ్ షఫివుల్లా

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి, అనంతపురం కలెక్టరేట్

'అనంత బాలోత్సవం' పేరుతో ఏటా నిర్వహించే పిల్లల పండుగ నేటి నుంచి మూడు రోజులపాటు జరుగనుంది. దీనికి సంబంధించిన ఏర్పాట్లను అనంత బాలోత్సవ కమిటీ పూర్తి చేసింది. ఈనెల 14 నుంచి 16వ తేది వరకు మూడు రోజులపాటు నగరంలోని లలిత కళాపరిషత్‌లో అకడమిక్, కల్చరల్ విభాగాల్లో పోటీలు సాగనున్నాయి. అనంత బాలోత్సవం పేరుతో ఏటా సాగుతున్న ఈ పోటీలు ఈసారి ఐదవసారి జరుగనున్నాయి. ఈ పోటీల్లో ఇప్పటి వరకు వందకుపైగా స్కూల్ తమ పేర్లను నమోదు చేసుకున్నట్టు బాలోత్సవ కమిటీ నిర్వహకులు తెలిపారు. ప్రతి రోజూ మూడు వేల మంది వరకు విద్యార్థులు పోటీల్లో పాల్గొననున్నారు. 60 విభాగాల్లో ఈ పోటీలు సాగనున్నాయి. ఎక్కడా విద్యార్థులకు ఇబ్బంది కలుగకుండా ఉండే విధంగా బలోత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అధ్యక్షురాలు షమీమ్ షఫీవుల్లా, కార్యదర్శి శ్రీనివాసరావు, కార్యనిర్వాహక కార్యదర్శి సావిత్రి, కోశాధికారి జిలాన్ తెలియజేశారు.

లలిత కళాపరిషత్ వేదికగా కార్యక్రమాలు

అనంత బాలోత్సవం కార్యక్రమం ప్రారంభమైనప్పటి నుంచి అంటే గడిచిన నాలుగు కార్యక్రమాలు అనంతపురం నగరంలోని ఆర్ట్స్ కళాశాల మైదానంలో జరుగుతూ వచ్చేవి. ఈసారి వేదిక మార్పు జరిగినట్టు బాలోత్సవ కమిటీ ఇది వరకే ప్రకటించింది. నగరంలోని లలిత కళాపరిషత్‌లో ఈ కార్యక్రమాలు నిర్వహించే విధంగా ఏర్పాట్లు చేశారు. ఈ విషయాన్ని పోటీల్లో పాల్గొనే విద్యార్థులు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు గమనించాలని నిర్వాహకులు సూచించారు.

ఏర్పాట్ల పరిశీలన

లలితకళాపరిషత్, గిల్డ్ ఆఫ్ సర్వీస్‌లో అనంత బాలోత్సవాల నిర్వహణ ఏర్పాట్లను అధ్యక్షులు షమీమ్ షఫివుల్లా, కార్యనిర్వాహక కార్యదర్శి వి.సావిత్రి తదితరులు పరిశీలించారు. ఈ సందర్భంగా గౌరవాధ్యక్షురాలు షమీమ్ షఫివుల్లా మాట్లాడుతూ అనంత బాలోత్సవం కమిటీ, లలితకళాపరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు పిల్లలకు నిర్వహించే కల్చరల్, అకాడమిక్ ఈవెంట్స్‌లో పిల్లలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అనంత బాలోత్సవం కమిటీ సభ్యులు శ్యామల, చంద్రిక, అశ్విని, ఓతురు పరమేష్, రామాంజినమ్మ, అరుణమ్మ, రామాంజినమ్మ, లక్ష్మి, ప్రజా సంఘాల నాయకులు ఎం.బాల రంగయ్య, ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి, నూరుల్లా, శివ శంకర్, బిహెచ్.రామయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు జరిగే పోటీలు

ఈనెల 14వ తేదీన శుక్రవారం నాడు ఆకడమిక్‌లో చిత్రలేఖనం, మెమోరీ టెస్టు, కార్టూన్, వ్యాస రచన, తెలుగు, ఇంగ్లీషు, కథా విశ్లేషణ, దిన పత్రిక పఠనం, కథా రచన, కవితా రచన, వ్యాస రచన, స్పెల్ బీ, సైన్సు ఎగ్జిబిషన్, వెస్టు టు బెస్టు ఈ విభాగాల్లో జూనియర్, సీనియర్స్ రెండు విభాగాల్లో పోటీలు జరుగనున్నాయి.

కల్చరల్‌లో : ఇక కల్చరల్‌లో జానపద గీతాలాపన, దేశ భక్తి గీతాలాపన, లఘునాటికలు, విచిత్ర వేషధారణ, ఫ్యాన్సీ డ్రస్ ఉండనున్నాయి. వీటిల్లోనూ సీనియర్, జూనియర్ విడివిడిగా ఉండనున్నాయి. ఈ పోటీల్లో ఉదయం పది గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల్లోపు ముగిసే విధంగా ఏర్పాట్లు చేసియున్నారు. వచ్చే విద్యార్థులకు అవసరమైన భోజన, నీటి వసతిని కల్పించినట్టు నిర్వాహకులు తెలిపారు.

ప్రాంగణాలకు ప్రముఖుల పేర్లు

లలిత కళాపరిషత్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు, గిల్డ్ ఆఫ్ సర్వీస్‌లో అకడమిక్ ఈవెంట్స్ జరగనున్నాయి. లలిత కళాపరిషత్ సాంస్కృతిక కార్యక్రమాలకు సంబంధించి స్టేజ్ 1కు లలితకళాపరిషత్ పూర్వపు కార్యదర్శులు కె.నరసింహమూర్తి, గాజుల నారాయణస్వామి ప్రాంగణం, స్టేజ్-2కు సంగీత విద్వాంసుడు పద్మశ్రీ జాకీర్ హుస్సేన్ ప్రాంగణం, స్టేజ్-3కు బుర్రకథ పితామహుడు పద్మశ్రీ షేక్ నాజర్ ప్రాంగణం, స్టేజ్-4కు మహిళా ఉద్యమ నాయకురాలు శకుంతలమ్మ ప్రాంగణం, స్టేజ్-5కు సీనియర్ పాత్రికేయుడు నందినేని దేవప్రసాద్ ప్రాంగణంగా నామకరణం చేశారు. అనంత బాలోత్సవం కమిటీ, గిల్డ్ ఆఫ్ సర్వీస్ సంయుక్త ఆధ్వర్యంలో సరోజిని నాయుడు ప్రాంగణంలో అకడమిక్ ఈవెంట్స్ జరగనున్నాయి. శుక్రవారం ఉదయం 10 గంటలకు జెన్‌టియు విసి సుదర్శన్‌రావు, డిఇఒ ఎం.ప్రసాద్‌బాబులు ముఖ్య అతిథులుగా హాజరై బాలోత్సవాలను ప్రారంభిస్తారని బాలోత్సవ కమిటీ నిర్వాహకులు తెలియజేశారు.

సైబర్ సేఫ్ అనంతపురమే లక్ష్యం

◆ ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతో అవగాహన
◆ "సైబర్ సురక్ష" ప్రారంభ కార్యక్రమంలో ఎస్పీ పి.జగదీష్

ప్రజాశక్తి -అనంతపురం క్రైం

సైబర్ సేఫ్ అనంతపురమే లక్ష్యంగా పలు అవగాహన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్లు ఎస్పీ పి.జగదీష్ పేర్కొన్నారు. గురువారం స్థానిక జెఎన్‌టియు ఆడిటోరియంలో "సైబర్ సురక్ష" (మన భద్రత-మన బాధ్యత) కార్యక్రమాన్ని ఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 13 నుంచి 26వ తేదీ వరకు సైబర్ మోసాలపై పోలీసు శాఖ ఆధ్వర్యంలో వివిధ రూపాల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో సైబర్ నేరాలు వేగంగా విస్తరిస్తూ ప్రజల్ని విపత్తులోకి నెట్టేస్తున్నాయన్నారు. మోసపూరిత ఫోన్ కాల్స్, ఈమెయిల్, సోషల్ మీడియా, బ్యాంకింగ్ డేటా దొంగిలించడం, ఆన్‌లైన్ షాపింగ్, ఫేక్ సైట్లు, సోషల్ మీడియాలో భయపెట్టే సందేశాలు పంపడం వంటి మోసాలతో చాలా మందిని వలలో వేసుకుని మోసం చేస్తున్నారన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు పంపే ఆన్‌లింక్‌లను తెరవరాదన్నారు. సైబర్ మోసాలను నియంత్రించేందుకు జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో "సైబర్ సురక్ష" (మన భద్రత- మన బాధ్యత) కార్యక్రమాన్ని తీసుకొచ్చామన్నారు. మూడు డిజిటల్ వ్యాన్లను జిల్లా వ్యాప్తంగా 15 రోజుల పాటు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సైబర్ క్రైం పోర్టర్ ఎన్సీఆర్పీలో సైబర్ వలంటీర్‌గా నమోదు చేసుకోవాలన్నారు. మహిళలు, యువతులు ఆన్‌లైన్ స్నేహాలపై జాగ్రత్తగా ఉండాలన్నారు. అనుమానం వచ్చిన కాల్స్‌కి, మెసేజ్‌లకు సమాధానం ఇవ్వరాదన్నారు. సైబర్ మోసగాళ్ళ బారిన పడిన వెంటనే మౌనం వీడి సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930కు సైబర్ క్రైమ్ పోర్టల్ www.cybercrime.gov.in ఫిర్యాదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జెఎన్‌టియు వైస్ ఛాన్సలర్ సుదర్శనరావు, రిజిస్ట్రార్ కృష్ణయ్య, ప్రిన్సిపాల్ చెన్నారెడ్డి, ఎస్‌బిఐ రీజినల్ మేనేజర్ రమేష్, లీడ్ బ్యాంక్ మేనేజర్ నరసింగరావు, అనంతపురం అర్బన్ డీఎస్పీ వి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నిబంధనల మేరకు క్రమబద్ధీకరణ

కలెక్టర్ డా॥వి.వినోద్‌కుమార్
క్షేత్రస్థాయిలో క్రమబద్ధీకరణ తొలి దరఖాస్తు పరిశీలన

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

క్రమబద్ధీకరణపై లబ్ధిదారురాలితో మాట్లాడుతున్న కలెక్టర్

ప్రభుత్వ నిబంధనల మేరకు క్రమబద్ధీకరణ పథకం కింద ఇంటి పట్టా మంజూరుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ డా॥వి.వినోద్ కుమార్ తెలియజేశారు. అనంతపురం రూరల్ కక్కలపల్లి గ్రామంలో క్రమబద్ధీకరణ పథకం - 2025 కింద దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారురాలు మేకల మేరి ఇంటికి కలెక్టర్ గురువారం వెళ్లి పరిశీలన చేశారు. ఇంటి పట్టా మంజూరు, క్రమబద్ధీకరణ తదితర విషయాలపై కలెక్టర్ ఆమెతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ క్రమబద్ధీకరణ పథకం - 2025 (రెగ్యులరైజేషన్ స్కీం - 2025) కింద ఆక్షేపణ లేని ప్రభుత్వ భూముల్లో నివాసాలు ఏర్పాటు చేసుకుని ఇల్లు కట్టుకున్న వారు ఎవరైనా ఇంటి పట్టా కోసం దరఖాస్తు చేసుకుంటే క్రమబద్ధీకరించి సంబంధించిన దరఖాస్తుదారుడికి ఇంటి పట్టాను మంజూరు చేసే అవకాశం ఉందన్నారు. ఈ పథకం కింద దారిద్ర రేఖకు దిగువన ఉండి 150 చదరపు గజాలలోపు ప్రభుత్వ స్థలంలో ఇల్లు కట్టుకున్న వారికి ఉచితంగా క్రమబద్ధీకరణ చేసి ఇంటి పట్టా మంజూరు చేస్తామన్నారు. 150 చదరపు గజాలకు పైబడి నిర్మాణం ఉంటే అలాంటి వారు 15 శాతం నుంచి 200 శాతం వరకు మార్కెట్ ధరను చెల్లిస్తే క్రమబద్ధీకరణ చేసేందుకు వీలుంటుందన్నారు. అధికారులు అన్నింటినీ పరిశీలించిన అనంతరం క్రమబద్ధీకరణ చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కేశవనాయుడు, తహాశీల్దార్ మోహన్ కుమార్, విఆర్ఒ, పంచాయతీ సెక్రటరీ పాల్గొన్నారు.

అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ ఏర్పాటు చేస్తాం

ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

ప్రజాశక్తిం-అనంతపురం రూరల్

మాట్లాడుతున్న ఎమ్మెల్యే దగ్గుపాటి

నగరంలో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. గురువారం నగరంలోని ఆర్అండ్‌బి అతిథి గృహంలో పబ్లిక్ హెల్త్ విభాగం, మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ వ్యవస్థపై చేపట్టాల్సిన అంశాలపై చర్చించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ త్వరలోనే నగరానికి అండర్ గ్రౌండ్ డ్రెయినేజీని తీసుకొస్తామన్నారు. ఇది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో నిర్మించాల్సి ఉంటుందన్నారు. ఇప్పటికే సీఎం చంద్రబాబు, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లామన్నారు. ఇప్పటికే రూ.750కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేశామని, ఈ విషయమై బడ్జెట్ సమావేశాల్లో చర్చిస్తామన్నారు.

39వ డివిజన్‌లో 'మీ ఇంటికి మీ ఎమ్మెల్యే'

నగరంలోని 39వ డివిజన్‌లో గురువారం 'మీ ఇంటికి-మీ ఎమ్మెల్యే' కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి ప్రజలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హౌసింగ్, డ్రెయినేజీ, వీధిలైట్లు వంటి సమస్యలను స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇల్లు లేని వారికి త్వరలోనే ఇల్లు మంజూరు చేస్తామన్నారు. ఇతర సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలస్వామి, సచివాలయ, మున్సిపల్ అధికారులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మద్యం దుకాణాల లైసెన్సులు రద్దు చేయాలి

సిపిఎం, ఐద్వా నాయకులు

ప్రజాశక్తి-గుంతకల్లు

ఆందోళన చేస్తున్న సిపిఎం, ఐద్వా నాయకులు

ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న మద్యం దుకాణాల లైసెన్సులను రద్దు చేయాలని సిపిఎం, ఐద్వా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక పొట్టి శ్రీరాములు కూడలిలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బి.శ్రీనివాసులు, పట్టణ కార్యదర్శి మారుతీప్రసాద్, ఐద్వా మహిళా సంఘం పట్టణ అధ్యక్షురాలు బి.జ్యోతి, డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి సురేంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మూడు రోజుల క్రితం ఆర్థిక సర్దుబాటు లోటు ఉందని 14శాతం మద్యం ధరలను పెంచిందన్నారు. దీంతో పేద, మధ్య తరగతి, దినకూలి చేసుకునే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు మద్యం ధరలు తగ్గిస్తామని చెప్పి.. అధికారంలోకి వచ్చిన తర్వాత మద్యం ధరలను పెంచడమే కాకుండా సమయపాలన లేకుండా ఉదయం 6 నుంచి రాత్రి 11 గంటల వరకూ మద్యం విక్రయాలు జరుగుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. మద్యం వ్యాపారులు దుకాణాల పక్కనే మందుబాబులు తాగేందుకు అనధికార సిట్టింగ్ రూములు నిర్వహిస్తున్నా ఎక్సైజ్ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. కొందరు మద్యం మత్తులో అసాంఘిక చర్యలకు పాల్పడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెంచిన మద్యం ధరలను ఉపసంహరించుకోవాలన్నారు. అలాగే మద్యం దుకాణాల దారులు సమయపాలన పాటించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు రామునాయక్, జయమ్మ, లక్ష్మీబాయి, సూరి, షాషా, ఎం.బాషా, శాఖ కార్యదర్శులు షకీరా, ఖాదర్, రాము, ఈరన్న, శివయ్య, డేనియల్, జాషువా, లక్ష్మి, లక్ష్మమ్మ, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

క్లస్టర్ లెవెల్ సమావేశం ఉత్తర్వులు రద్దు చేయాలి

డిఇఒకు యుటిఎఫ్ నాయకుల వినతి

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

డిఇఒకు వినతిపత్రం అందజేస్తున్న యుటిఎఫ్ నాయకులు

ప్రతినెలా 3వ శనివారం క్లస్టర్ లెవెల్ సమావేశం నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ అధికారులు ఇటీవల జారీ చేసిన ఉత్తర్వులు తక్షణమే రద్దు చేయాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోవిందరాజులు, లింగమయ్య డిమాండ్ చేశారు. గురువారం యుటిఎఫ్ ఆధ్వర్యంలో నగరంలోని కార్యాలయంలో డిఇఒ ఎం.ప్రసాద్‌బాబును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల విద్యాశాఖ ఉన్నతాధికారులు జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం ప్రతినెలా 3వ శనివారం మధ్యాహ్నం పాఠశాల సముదాయాల సమావేశ నిర్వహించాలని చెప్పారన్నారు. తద్వారా ఉపాధ్యాయులకు పాఠశాలల సముదాయ సమావేశానికి చేరుకోవడానికి ఇబ్బందికరమైన పరిస్థితులు ఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం తర్వాత ఈయాప్‌లో అటెండెన్స్ వేసి తిరిగి పాఠశాల సముదాయ సమావేశానికి చేరడానికి 10 నుంచి 20 కిలోమీటర్లు ఉన్న దూరం ప్రయాణం చేయడానికి ఎక్కువ సమయం పడుతుందన్నారు. మధ్యాహ్న సమయాలలో ప్రయాణం చేయడానికి రవాణా సదుపాయాలు లేక ఉపాధ్యాయులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురికావాల్సి ఉంటుందన్నారు. ముఖ్యంగా మహిళా ఉపాధ్యాయులు సమావేశాలకు చేరుకోవడం చాలా కష్టంగా ఉంటుందన్నారు. సాయంత్రం 5 గంటల వరకు సమావేశం ముగించుకుని గ్రామీణ ప్రాంతాల నుంచి వెళ్లడానికి ప్రయాణ సదుపాయాలు ఉండవన్నారు. కావున ఈ విషయాన్ని మరొకసారి పున:పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు.

అలాగే 2004 మే నెలలో జరిగిన సాధారణ ఎన్నికల నిర్వహణలో పాల్గొన్న ఉపాధ్యాయులకు (ఎన్నికల సిబ్బందికి) సంపాదిత సెలవులు వారి సర్వీస్ రిజిస్టర్‌లలో నమోదు చేడానికి సంబంధిత డిడిఒలు, డిఇఒ ఉత్తర్వులను అడుగుతున్నారని తెలిపారు. కావున ఇప్పటికైనా తగు ఉత్తర్వులను ఇచ్చి ఉపాధ్యాయులకు (ఎన్నికల సిబ్బందికి) న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎసి గోవిందనాయక్, యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు రమణయ్య, సహాధ్యక్షురాలు సరళ, జిల్లా కార్యదర్శి సుబ్బరాయుడు, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు దేవేంద్రమ్మ, సీనియర్ నాయకులు మహమ్మద్ జిలాన్, నాయకులు శ్రీనివాసులు, పవన్ కుమార్, ఆదిశేషయ్య తదితరులు పాల్గొన్నారు.

వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే నిందలు..!

ఎమ్మెల్యే దగ్గుపాటిపై మేయర్ ఫైర్

ప్రజాశక్తి-అనంతపురం

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చేసిన అభివృద్ధి ఏంటో చెప్పుకోలే గత ప్రభుత్వంపై నిందలు మోపడం విడ్డూరంగా ఉందని మేయర్ మహమ్మద్ వసీం అన్నారు. గురువారం వైసిపి జిల్లా కార్యాలయంలో డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైపుల్లా బేగ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు నరసింహులుతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ చేపట్టిన 'మీ ఇంటికి మీ ఎమ్మెల్యే' కార్యక్రమంలో ప్రజల వద్దకు వెళ్లి గత ప్రభుత్వంలో అభివృద్ధే జరగలేదని చెప్పడం బాధాకరమన్నారు. వైసిపి పాలనలో ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి చేసిన అభివృద్ధిని అనంతపురంలో చిన్న పిల్లలను అడిగినా చెబుతారన్నారు. వైసిపి హయాంలో రూ.1045 కోట్ల అభివృద్ధి పనులు జరిగాయన్నారు. ముఖ్యంగా బళ్లారి బైపాస్ నుంచి పంగల్ రోడ్డు వరకూ నాలుగు వరుసల రహదారితోపాటు టవర్ క్లాక్ వద్ద ఫ్లైఓవర్ బ్రిడ్జి, అండర్‌పాస్ బ్రిడ్జి నిర్మించిన ఘనత తమకే దుక్కుతుందన్నారు. వీటితోపాటు రూ.90 కోట్లతో గుత్తి రోడ్డును నాలుగు వరసల రహదారిగా తీర్చిదిద్దడం, రూ.11కోట్లతో ఎన్టీఆర్ మార్గ్, రూ.300 కోట్లతో ప్రభుత్వ ఆసుపత్రి ఎంసిహెచ్ బ్లాక్ నిర్మాణం, ఎన్ క్యాప్, 14వ ఆర్థిక సంఘం నిధులు రూ68.72 కోట్లు, జనరల్, జీజీఎంపీ నిధులు రూ.49.50 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు, రూ.19 కోట్లతో సీడీ ఆసుపత్రితోపాటు 6 అర్బన్ హెల్త్ సెంటర్లు నిర్మాణం వంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఇక కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 8 నెలలుగా ఏం చేస్తున్నారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. ఏమీ చేయలేదు కాబట్టే.. గత ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే దగ్గుపాటి వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని సూచించారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు శేఖర్‌బాబు, రహంతుల్లా, కమల్‌భూషణ్, శ్రీనివాసులు, అనిల్‌కుమార్‌రెడ్డి, లాలూ, కో అప్షన్ సభ్యులు షంషుద్దీన్, వైసిపి జిల్లా అధికార ప్రతినిధి చింతకుంట మధు, నాయకులు సుబ్బారావు, గంగాధర్, దాదాఖలందర్, దాదు, రామచంద్ర, కెఎం.బాషా, సీన, తదితరులు పాల్గొన్నారు.

విలేకులతో మాట్లాడుతున్న మేయర్ మహమ్మద్‌వసీం

'ఉపాధి' అవినీతి సొమ్మును రికవరీ చేయాలి

ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కృష్ణమూర్తి

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

మాట్లాడుతున్న ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కృష్ణమూర్తి

ఉపాధి హామీ పథకం పనుల్లో చోటు చేసుకున్న అవినీతి సొమ్మును రికవరీ చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.కృష్ణమూర్తి డిమాండ్ చేశారు. గురువారం గణేనాయక్ భవన్‌లో నిర్వహించిన సంఘం జిల్లా కమిటి సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఉపాధి హామీ పనుల్లో జరిగిన అవినీతి అక్రమాలను సామాజిక తనిఖీ ద్వారా కోట్ల రూపాయలు బయటపెట్టినట్లు పత్రికల ద్వారా అధికారులు తెలిజేశారన్నారు. అయితే ఇప్పటి వరకు రికవరీ చేయకుండా జిల్లా ఉన్నతాధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. అధికారులు వెంటనే రికవరీ చేసి అవినీతి అక్రమాలకు పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పనులలో వంద రోజులు పూర్తి చేసుకున్న కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అదనంగా 50 రోజులు పని దినాలు కల్పించాలన్నారు. ఎండలు ప్రభలుతున్న సందర్భంగా పనులు దగ్గర కనీస సౌకర్యాలు పని ముట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటి వరకు సుమారుగా 6, 7 వారాల బిల్లులు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలన్నారు. అడిగిన వారందరికీ కొత్త జాబు కార్డ్లులు మంజూరు చేయాలని, 25 మంది నుంచి శ్రమశక్తి గ్రూపులు ఏర్పాటు చేయడానికి అవకాశం కల్పించాలన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి ఉపాధి హామీ పనుల పర్యవేక్షణకు తగిన సిబ్బందిని వెంటనే నియమించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సంఘం ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు సూరి, జిల్లా ఉపాధ్యక్షులు సోమశేఖర్, కృష్ణ, నారాయణ, జిల్లా సహాయ కార్యదర్శి భాస్కర్, జిల్లా కమిటీ సభ్యులు పెద్దయ్య, ఎర్రినాగప్ప, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు పక్కా సమాచారం ఇవ్వాలి

కౌలురైతు సంఘం జిల్లా కార్యదర్శి బాల రంగయ్య

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

నోటీసు చూపుతున్న నాయకులు

కంది కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఖచ్చితమైన సమాచారం అందజేయాలని ఎపి కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.బాలరంగయ్య డిమాండ్ చేశారు. గురువారం కౌలు రైతుసంఘం, సిఐటియు ఆధ్వర్యంలో కార్యదర్శులు బాల రంగయ్య, రామాంజనేయులు అనంతపురం రూరల్ మండలం చియ్యేడు సొసైటీ వద్ద ఉన్న కంది కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఇక్కడ గోని సంచులు లేని కారణంగా 15న కందులు కొనుగోలు చేస్తామని ఒక పేపరు నోటీస్ అతికించారన్నారు. ఇందులో ఫోన్ నెంబర్, సంబంధిత అధికారి సమాచారంకానీ లేదన్నారు. రైతులు సొసైటీ చుట్టూ తిరుగుతూ కందులు కొనుగోలు సమాచారం తెలియక అయోమయానికి గురవుతున్నారని తెలిపారు. రైతు సేవాకేంద్రాల్లో రైతు పేరు నమోదు చేసుకున్న తర్వాత ఈక్రాప్ బుకింగ్ ఆధారంగా రైతులను గుర్తిస్తున్నారని తెలిపారు. ఈ సమాచారం కందులు కొనుగోలు కేంద్రాలకు రైతు సేవా కేంద్రం పంపిస్తే కొనుగోలు కేంద్రం నుంచి రైతుకు ఓటిపి ద్వారా సమాచారం వస్తే అప్పుడు కందులు శాంపుల్ తీసుకురమ్మని కొంత మందికి మాత్రమే సమాచారం తెలియజేస్తున్నారని తెలిపారు. కందులు శ్యాంపిల్స్ తీసుకు వచ్చిన తర్వాత కొనుగోలు తేదీ వాటిని ముందు వెనక రైతులు ఎవరి ద్వారా సేకరిస్తామని సమాచారం లేకుండా రైతులను అయోమయానికి గందరగోళానికి గురిచేస్తున్నారని తెలిపారు. కావున రైతులందరికీ అర్థమయ్యే పద్ధతిలో ప్రతి రైతుకు ఏ సమయంలో కొనుగోలు చేస్తారో సమాచారం అధికారులు ముందుగా తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు పరమేశ్వర్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

విరివిగా 'ఉపాధి' పనులు కల్పించాలి

నార్పల : ఉపాధి హామీ పథకంలో కూలీలందరికీ పనులు కల్పించాలని పీడీ సలీంబాషా సూచించారు. గురువారం మండల కేంద్రంలో ఉపాధి హామీ పనుల్లో భాగంగా గాలిమరల కొండల్లో జరుగుతున్న కందకాల ఏర్పాటు పనులను పీడీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఉపాధి కూలీలకు విరివిగా పనులు కల్పించాలన్నారు. ఇక ఎండలు ఎక్కువ కానున్న నేపథ్యంలో కూలీలకు పనులు చేసేచోట నీరు, నీడతోపాటు మెడికల్ కిట్లు, ఒఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఒలు ఎర్రమ్మ, రమేష్, రామారావు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మెట్లు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

వాద్వానీ ఫౌండేషన్‌తో జెఎన్‌టియు ఒప్పందం

అనంతపురం : అనంతపురం జెఎన్‌టియు వ్యవస్థాగత విద్యావ్యవస్థను సమగ్ర పరచడంలో ముఖ్యమైన అడుగు వేసింది. ఇందులో భాగంగా గురువారం వాద్వానీ ఫౌండేషన్‌తో భాగస్వామ్య ఒప్పందం చేసుకుంది. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ అధికారుల సమక్షంలో ఉపకులపతి హెచ్.సుదర్శనరావు, రిజిస్ట్రార్ ఎస్.కృష్ణయ్య, ఆచార్య ఎస్‌వి. సత్యనారాయణ, కళాశాల ప్రిన్సిపాల్ పి.చెన్నారెడ్డి, వాధ్వానీ ఫౌండేషన్ డైరెక్టర్ దయాకర్ మూర్తి వ్యూహాత్మక భాగస్వామ్యం సమక్షంలో సమ్మతి లేఖతో ఈ సహకారం ప్రారంభమైంది. ఒప్పందం మొదటి అడుగులో భాగంగా విశ్వవిద్యాలయం దాని అనుబంధ కళాశాలల నుంచి విద్యావేత్తల కోసం ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం (ఎఫ్‌డిపి) నిర్వహించనుంది.

In The Court of The Prl. Junior Civil Judge Cum Judicial Megistrate of First Class, Ananthapuramu

E.P. No.350/2023 in D.R.A. No.117 / 2021

Between:
M/s Shriram Chits India (P) Ltd. Ananthapuramu. Rep.by its Manager/ G.P.A. Holder ...D.Hr.
And
L.Mohan Reddy and others ...J.Drs

Notice To J.Dr No:2

J.Dr No:2: A.Rajasekhar S/o A.Krishna Murthy, Lineman EMP.ID.No:00017590, A.P.S.P.D.C.L. Kanekal Sub-Station, Ananthapur Dist.

పై నెంబరు కేసులో 2వ J.Dr అయిన మీ హాజరు నిమిత్తం 17/02/2025వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై ఏమైనా ఆక్షేపణలు తెలుపుకొనవలెను.లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

M.SURESH KUMAR
Advocate, Ananthapuramu,

In The Court of The II Addl. Junior Civil Judge, Ananthapuramu

O.S. No.1583/2023

Between:
Pullagura Sasikala ...Plaintiff
And
G.Ramesh ...Defendant

Notice To The Defendant

To,
G.Ramesh S/o G.Ramappa,Teacher, D.No:1-1-411-16, Flot No:304, Anannya Enclave, R.K.Nagar, Ananthapuramu City.

పై నెంబరు కేసులో ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం 17/02/2025వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై ఏమైనా ఆక్షేపణలు తెలుపుకొనవలెను.లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

K.VISWANATHA REDDY,
Advocate, Ananthapuramu,

In The Court of The Prl. District Judge, Ananthapuramu

O.S. No.46/2024

Between:
Badimekala Balaram ...Plaintiff
And
Muntimadugu Suresh Kumar ...Defendant

Notice To The Defendant

To,
Muntimadugu Suresh Kumar S/o Late M.Gopal, R/of D.No:N2/15H, Shilpa Lepakshi Nagar, Kadiri Road, Ananthapuramu City.

పై నెంబరు కేసులో ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం 17/02/2025వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై ఏమైనా ఆక్షేపణలు తెలుపుకొనవలెను.లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

ALURU RAGHAVENDRA, Advocate,
Ananthapuramu.Cell:9440181500

మహారాజశ్రీ మొదటి అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జిగారి కోర్టు, అనంతపురం

O.S. No.1718/ 2023

Between:
బండి శివ ...వాది
V/S
శ్రీమతి జె.సువర్ణ మరియు ఇతరులు ...ప్రతివాదులు

D3: జె.జయశ్రీ D/o లేట్ వెంకటరమణ, D.No:5/477, 5వ రోడ్, అనంతపురం.

పై దావాలోని 3వ ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం 18/02/2025వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై ఏమైనా ఆక్షేపణలు తెలుపుకొన వలెను.లేని యెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

కె.ఎల్.ఎన్.ప్రసాద్,
అడ్వకేట్, అనంతపురం.

Before the Hon'ble Permanent Lok Adalat for Public Utility Services, ANANTHAPURAMU, A.P.
Permanent Lok Adalat Case No.98/2023

Between :
The Ananthapuram Co-Operative Urban Bank Ltd.Rep.by Chief Executive Officer, D.No.10-446, Subhash Road, Ananthapuram Town- 515001. (A.P) ...Applicant
And
1) K.Mallilkarjuna
2) R.Venkatarami Reddy ...Respondents

Notice to Respondent No.1

R.1: K.Mallilkarjuna S/o K.C.Raju, aged 41 yrs, Hindu, Owner Watches Shop, D.No.12-224,Sai Nagar, Ist Cross,Ananthapurarnu town - 515001. Mobile:-9440837246.

పై నెంబరు కేసులో 1వ రెస్పాండెంట్స్ అయిన మీరు Conciliation Effors నిమిత్తం మీ హాజరు 07/03/2025 వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. కావున ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైనా ఆక్షేపణలు తెలుపుకొనవలెను.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)

బి.సత్యనారాయణ రెడ్డి, న్యాయవాది,
అనంతపురం, సెల్:9849665596

సచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటించాలి

నార్పల : మండలంలోని సచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటించాలని డివిఎల్‌డిఒ లలితాబాయి సూచించారు. గురువారం మండల కేంద్రంలోని 1, 3వ సచివాలయాలను ఎంపిడిఒ గంగావతితో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డివిఎల్‌డిఒ మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగులు అత్యవసర సమయంలో సెలవు పెట్టుకోవాల్సి వస్తే తోటి ఉద్యోగులతోనైనా.. వారి సొంత లాగిన్‌లోకాని దరఖాస్తు చేసుకోవాలన్నారు. అలాకాకుండా ఇష్టానుసారంగా విధులకు రావడం.. వెళ్లడం చేస్తే చర్యలు తీసుకోవాల్సి వస్తుందన్నారు. తాను చూసిన కొన్ని సచివాలయాల్లో కొందరు సచివాలయ ఉద్యోగులు వారి లాగిన్లలో సెలవుకు దరఖాస్తు చేసుకోలేదన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని కార్యదర్శులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి శ్యామల, వీఆర్‌ఒ నిరంజన్‌రావు, ఎఎన్‌ఎం లక్ష్మి, డిజిటల్ అసిస్టెంట్ జయచంద్ర, ఇంజనీరింగ్ అసిస్టెంట్ చంద్రబాబు, పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఫారంపాండ్ పనులు చేపట్టాలి

యల్లనూరు : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఐదెకరాలల్లోపు ఉన్న రైతుల పొలాల్లో ఫారంపాండ్ పనులు చేపట్టాలని ఎంపిడిఒ వాసుదేవరెడ్డి సూచించారు. గురువారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఉపాధి సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా రైతుల పొలాల్లో ఫారంపాండ్లు ఏర్పాటు చేస్తే రైతులకు చాలా ఉపయోగపడుతాయన్నారు. కావున ఒక్కొక్క ఫీల్డ్ అసిస్టెంట్ 15 ఫారంపాండ్లు చేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎపిఒ షబ్బీర్, ఇసి ఓబులు, టెక్నికల్ అసిస్టెంట్లు శ్రీనివాసులు, శంకర్, ప్రతాప్, ఆదిల్ బాషా, జయరామ్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

పాస్టర్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ ఎన్నిక

అనంతపురం : నగరంలోని రాచానపల్లిలోని యేసు కృపా మందిరంలో గురువారం జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పాస్టర్ రెడ్డివారి నెహెమ్యా నాగరాజు, అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్‌గా పాస్టర్ పి మార్కు, సెక్రటరీగా పాస్టర్ జీవర్ ఆనంద్, జాయింట్ సెక్రటరీగా పాస్టర్ వి మనస్సే, ట్రెజరర్‌గా పాస్టర్ కె. జీవన్‌బాబు, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా పాస్టర్ జయంగీర్ జాషువా, పాస్టర్ లాబాన్ సుధాకర్, పాస్టర్ విజయ్‌సింహ, పాస్టర్ చార్లెస్ నాయక్‌ను ఎన్నుకున్నారు. నూతన సభ్యులను సభకు పరిచయం చేసి బొకేతో, శాలువాతో ఆహ్వానం పలికారు.

విద్యార్థులు సేవాదృక్పథాన్ని అలవర్చుకోవాలి

ఫిబ్రవరి : విద్యార్థులు నైతిక విలువలతోపాటు సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని ఉపాధ్యాయులు రామ్‌కుమార్ సూచించారు. గురువారం స్థానిక టిసి ప్రభుత్వ హైస్కూల్‌లో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కౌట్స్, గైడ్స్‌తో విద్యార్థుల్లో నైతిక విలువలు, సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలన్నారు. అంతేగాకుండా విద్యార్థులకు భవిష్యత్తులో విద్య, ఉపాధి అవకాశాల్లో ప్రత్యేక రిజర్వేషన్ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో స్కౌట్ మాస్టర్ సిహెచ్.వరహాలు, గైడ్ కెప్టెన్ జి.రమ్యకృష్ణ, పాఠశాల విద్యాకమిటీ ఛైర్మన్ డి.హరిత, వైస్‌ఛైర్మన్ నబిరసూల్, ఉపాధ్యాయులు ఎన్.భాగ్యలక్ష్మిదేవి,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌ను నిరసిస్తూ నేటి నుంచి నిరసనలు

డి.హీరేహాళ్ : కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ వామపక్షాల ఆధ్వర్యంలో ఈనెల 14నుంచి 20వ తేదీ వరకూ నిరసనలు తెలపనున్నట్లు సిపిఎం మండల కార్యదర్శి లోకేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికిగానీ, రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్టుకు నిధులు కేటాయించకపోవడం బాధాకరమన్నారు. ఈ సందర్భంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి చేసిన తీవ్ర అన్యాయాన్ని ప్రజలకు తెలియజేసేందుకే నిరసనలు తెలపనున్నట్లు తెలిపారు. కావున నిరసనల్లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

ప్రణతికి డాక్టరేట్

అనంతపురం సిటీ : జిల్లాకు చెందిన ఓ.ప్రణతి డాక్టరేట్ పట్టా పొందారు. హైదరాబాదులోని సెంటర్ ఫర్ ఎకనామిక్స్ అండ్ సోషల్ స్టడీస్ (సిఇఎస్‌ఎస్)లో ప్రొఫెసర్ సిహెచ్ బలరాములు పర్యవేక్షణలో 'పట్టణ, స్థానిక రాజకీయాల్లో మహిళల పాత్ర' అనే అంశంపై ప్రణతి చేసిన పరిశోధనకు డాక్టరేట్ ప్రదానం చేశారు. సెస్ డైరెక్టర్ స్థానిక ప్రభుత్వాల రాజకీయాల్లో మహిళలు పోషిస్తున్న పాత్రను, అడ్డంకులను, వారి ప్రాధాన్యత మూలాలను ఈ పరిశోధన వెలుగులోకి తెచ్చిందన్నారు.

కేశవరెడ్డి స్కూల్ సీజ్

ప్రజాశక్తి-అనంతపురం

కేశవరెడ్డి స్కూల్‌ను సీజ్ చేస్తున్న అధికారులు

నగర శివారుల్లోని వడియంపేట గ్రామం వద్ద ఉన్న కేశవరెడ్డి స్కూలును విద్యాశాఖ అధికారులు సీజ్ చేశారు. కేశవరెడ్డి స్కూల్‌లో జరుగుతున్న అవకతవలను నిరసిస్తూ ఐక్యవిద్యార్థి సంఘాల నేతలు గురువారం సంబంధిత కేశవరెడ్డి స్కూల్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి నేతలు అమర్‌యాదవ్, చక్రధర్, సతీష్‌చౌదరి మాట్లాడుతూ ముందస్తుగా 9వ తరగతి విద్యార్థులకు 10వ తరగతి పాఠాలు చెప్పడంతోపాటు విద్యాసంస్థలోనే పాఠ్యపుస్తకాలను అమ్ముతున్నారన్నారు. అంతేగాకుండా 9వ తరగతి విద్యార్థులకు పదో తరగతికి వెళ్లాలంటే తక్షణం 50 శాతం ఫీజు చెల్లించాలని తల్లిదండ్రులను పీడిస్తున్నారన్నారు అనంతరం ఆయా విషయాలను ఫోన్ ద్వారా ఆర్‌జెడి, డిఇఒకు ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన విద్యాశాఖ అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని కేశవరెడ్డి స్కూల్‌ను సీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌ఎస్‌ఎఫ్ ఓబుల్‌రెడ్డి, జెఎసి నేతలు రాజేష్, విజయ్, అభిరామ్, నరేష్ పార్థు, రమణ, చరణ్, తదితర విద్యార్థి నేతలు పాల్గొన్నారు.

వైసిపి బలోపేతానికి సమిష్టగా పని చేస్తాం

మాజీమంత్రి, వైసిపి నేత సాకే శైలజానాథ్

ప్రజాశక్తి-అనంతపురం

శైలజానాథ్‌ను సన్మానిస్తున్న వైసిపి నాయకులు

వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అందరూ సమిష్టిగా పని చేద్దామని మాజీమంత్రి, వైసిపి నేత సాకే శైలజానాథ్ పిలుపునిచ్చారు. గురువారం వైసిపి యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పలువురు యువకులు సాకే శైలజానాథ్‌ను ఆయన స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శైలజానాథ్ మాట్లాడుతూ వైఎస్ జగన్ పాలనలో అన్నివర్గాలకు మంచి జరిగిందని, చంద్రబాబు అధికారంలోకి వచ్చాక మాటలకే పరిమితం అవుతున్నారన్నారు. సాకే చంద్ర నాయకత్వంలో జగన్ ఆశయ సాధన కోసం యువకులు నిర్మాణాత్మకంగా పని చేస్తున్నారని కితాబిచ్చారు. భవిష్యత్‌లో పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి యువజన విభాగం అనంతపురం నియోజకవర్గ అధ్యక్షుడు శ్రీనివాస్‌దత్తా, యువజన విభాగం నాయకులు సాకే మహేష్, లోక్‌నాథ్‌రెడ్డి, సురేంద్ర, రియాజ్, సాకే కుమార్, చంద్ర, నాగార్జున, వైను, ఆనంద్, తిక్కయ్య, అప్పు, లింగమయ్య, సాయి, షాషు, హర్షవర్ధన్, నవీన్, సాకే రాజు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఆడపిల్లలు స్వీయ రక్షణను పెంపొందించుకోవాలి

సిడిపిఓ బిఎన్ శ్రీదేవి

ప్రజాశక్తి-ఉరవకొండ

మాట్లాడుతున్న సిడిపిఓ బిఎన్ శ్రీదేవి

ఆడపిల్లలు స్వీయ రక్షణతోపాటు మానసిక సంసిద్ధతను పెంపొందించుకోవాలని ఉరవకొండ ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఒ బిఎన్ శ్రీదేవి పిలుపునిచ్చారు. గురువారం విడపనకల్లు మండల పరిధిలోని పాల్తూరు హైస్కూల్‌లో విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి సమాజంలో ఆడపిల్లలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆడపిల్లలు అన్ని రంగాలలో నైపుణ్యతను సాధించాలంటే విద్యతోనే సాధ్యమన్నారు. ప్రతిఒక్కరూ ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని గొప్ప ఆశయంతో విద్యను అభ్యసించాలన్నారు. నేటి సమాజంలో ఆడపిల్లలకు రకరకాల సమస్యలు విద్యార్థి దశలో మొదలుకుని ఉద్యోగాల్లో వ్యవసాయ పనులు చేసే చోట ఇండ్లలో రకరకాల సమస్యలు ఎదురవుతుంటాయని, వాటిని ఎదుర్కోవడానికి స్వీయ రక్షణ నైపుణ్యతను పెంపొందించుకుని మానసిక దృఢత్వంతో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకొని ముందుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సర్వమంగళ, ఎసిడిపిఒ యల్లమ్మ, సూపర్‌వైజర్ విజయకుమారి,తదితరులు పాల్గొన్నారు.

ప్రతి రైతు యూనిక్ ఐడి తీసుకోవాలి : ఎడిఎ రవి

ప్రజాశక్తి-రాప్తాడు

సమావేశంలో మాట్లాడుతున్న ఎడిఎ రవి

రైతులు తప్పనిసరిగా యూనిక్ ఐడి నెంబర్‌ను తీసుకోవాలని ఎడిఎ రవి సూచించారు. గురువారం మండలంలోని గొందిరెడ్డిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా యూనిక్ ఐడి నెంబర్లను తీసుకునేందుకు అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఎందుకంటే ఇకనుంచి ప్రభుత్వం నుంచి ప్రయోజనం పొందాలంటే ఈ కార్డు తప్పనిసరి అన్నారు. పంట నమోదు, పిఎం కిసాన్, ఇన్‌పుట్ సబ్సిడీ, బీమా, విత్తన రాయితీలు, యాంత్రీకరణ రాయితీలు, పంట ఉత్పత్తుల అమ్మకాల కోసం, ఐడి తప్పనిసరి అన్నారు. ఆధార్ తరహాలో సాగుభూమి కలిగిన రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ ఐడెంటిఫికేషన్ నెంబర్ తీసుకోవాలన్నారు. రైతులు వెంటనే ఆర్‌ఎస్‌కెని సంప్రదించి ఆధార్ లింక్ ఉన్న ఫోన్ నెంబరు, పట్టాదారు పాసుపుస్తకం అందించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కోరారు.

పుట్లూరు : మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో రైతుల ఐడి రిజిస్ట్రేషన్‌పై రైతు సేవా కేంద్రం సిబ్బందికి గురువారం శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా సహాయ వ్యవసాయ సంచాలకులు చెంగళరాయుడు రైతులకు రిజిస్ట్రేషన్ ఐడి ఎలా చేయాలన్న విధానంపై అవగాహన కల్పించారు. ప్రతి రైతు తప్పనిసరిగా తమ పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్‌కు అనుసంధానమైన సెల్‌ఫోన్‌ను తీసుకొచ్చి రైతు సేవా కేంద్రాల్లో తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. కాగా కంది కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శేషారెడ్డి, మండల వ్యవసాయ అధికారిణి కాత్యాయిని, ఎఎస్‌ఒ విజయ్‌కుమార్, ఆత్మా బిటిఎం చంద్రశేఖర్‌రెడ్డి, ఎఇఒ హరి, రైతు సేవా కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్‌ఆర్‌ఐటిలో 'క్వాలిటీ ఇంప్రూవ్‌మెంట్'

అనిల్‌కుమార్‌ను అభినందిస్తున్న సాంబ శివారెడ్డి

శింగనమల : బుక్కరాయసముద్రం మండల పరిధిలోని రోటరీపురం గ్రామం వద్ద ఉన్న శ్రీనివాస రామానుజన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో హ్యుమానిటీస్, సైన్సెస్ విభాగంలో ఇంగ్లీష్ అధ్యాపకుడు అనిల్‌కుమార్ ప్రతిష్టాత్మకమైన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మద్రాస్ నుంచి డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీని అందుకున్నారు. ఐసీట్ సంయుక్తంగా క్వాలిటీ ఇంప్రూవ్‌మెంట్ ప్రోగ్రామ్, ఎస్‌ఆర్‌ఐటి (అటానమస్) కింద అతని పరిశోధనలను ఎంపిక చేసింది. దీంతో ఇఎల్‌టిలో అనిల్ తన పరిశోధనను నిర్వహించారు. అప్లయిడ్ లింగ్విస్టిక్స్‌లో నైపుణ్యం కలిగిన ప్రొఫెసర్ ఎస్‌పి ధనవేల్, హెచ్‌ఎస్‌ఎస్ విభాగం, ఐఐటి మద్రాస్ పర్యవేక్షణలో ఉన్నారు.

వైసిపి రాష్ట్ర కార్యదర్శిగా రమేష్‌గౌడ్

అనంతపురం : వైసిపి రాయలసీమ జోనల్ ఛైర్మన్‌గా ఉన్న రమేష్ గౌడ్‌ను రాష్ట్ర కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈమేరకు పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి గురువారం జిల్లా కార్యాలయానికి ఉత్తర్వులు వెలువడ్డాయి.

జాతీయ స్కేటింగ్ పోటీల్లో 'శ్రీచైతన్య' విద్యార్థుల సత్తా

విద్యార్థులను అభినందిస్తున్న ఎజిఎం సుబ్బారెడ్డి

అనంతపురం : నగరంలోని హౌసింగ్ బోర్డులో ఉన్న శ్రీచైతన్య స్కూల్ ఎటిపి–8లో చదువుతున్న లెహత్‌కూమార్, హనీష్ జాతీయ స్కేటింగ్ పోటీల్లో సత్తాచాటారు. ఈమేరకు ఆయా విద్యార్థులను ఆయా పాఠశాలలో ఎజిఎం సుబ్బారెడ్డి గురువారం అభినందించారు. ఈ సందర్భంగా ఎజిఎం మాట్లాడుతూ పూణేలో జరిగిన నేషనల్ లెవెల్ స్కేటింగ్ పోటీల్లో విజయం సాధించారన్నారు. విద్యార్థులు ముమ్ముందు మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నేత్రావతి, కోఆర్డినేటర్ నాగభూషణం, డీన్ అరుణ్‌కిరణ్, ప్రైమరీ కోఆర్డినేటర్ పూజ, ప్రీప్రైమరి కోఆర్డినేటర్ సబిత, పిఇటి శివప్రకాష్ సుహాసిని, ఇన్‌ఛార్జిలు దైవకృప, అర్షియా, రషీద, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సరోజినీనాయుడుకు నివాళి

గుత్తి : స్వాతంత్ర్య సమరయోధురాలు, కవయిత్రి సరోజినీనాయుడు జయంతిని పురస్కరించుకుని గురువారం పట్టణంలోని పెన్షనర్ల భవనంలో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలె ఎపి రాష్ట్ర పెన్షనర్ల సంఘం అదనపు కార్యదర్శి జెన్నే కుళ్లాయిబాబు, సంయుక్త కార్యదర్శి లక్ష్మీనారాయణరెడ్డి, కార్యదర్శి కె.రామ్మోహన్, నాయకులు శామ్యూల్, నారాయణరెడ్డి, చెన్నారెడ్డి, నారాయణ శెట్టి, దేవదాసు, తదితరులు పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్ తనిఖీ

గుత్తి : పట్టణంలోని గాంధీ కూడలిలో ఉన్న అన్నక్యాంటీన్‌ను మున్సిపల్ కమిషనర్ బి.జబ్బార్‌మియా గురువారం తనిఖీ చేశారు. ఇందులో భాగంగా టోకెన్, ఫుడ్ సర్వీసింగ్, క్లీనింగ్ పని తీరును పరిశీలించారు. క్యాంటీన్ ను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కమిషన్ కార్మికులకు సూచించారు. అలాగే అన్న క్యాంటీన్ పరిసరాల్లో మున్సిపల్ కార్మికులతో శుభ్రం చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎఇ హరికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

హౌస్ మ్యాపింగ్ సర్వే పూర్తి చేయాలి

యల్లనూరు : మండల వ్యాప్తంగా హౌస్‌హోల్డ్ మ్యాపింగ్ సర్వేను పూర్తి చేయాలని తహశీల్దార్ రాజా సూచించారు. గురువారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ హౌస్‌హోల్డ్ మ్యాపింగ్‌లో విఆర్‌ఒలు వెనుకబడి ఉన్నారన్నారు. వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ వాసుదేవరరెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ మునికుమార్, ఆర్ఐ నారాయణమ్మ, విఆర్‌ఒలు పాల్గొన్నారు.

గ్రామీణ పార్కు పరిశీలన

తొట్లను పరిశీలిస్తున్న పీడీ సలీంబాషా

యల్లనూరు : మండల పరిధిలోని తిమ్మంపల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద ఏర్పాటు చేసిన గ్రామీణ పార్కును ప్రాజెక్టు డైరెక్టర్ సలీమ్‌బాషా గురువారం పరిశీలించారు. తర్వాత గ్రామంలోని ఇళ్ల వద్ద వ్యక్తిగత మురుగుదొడ్లను పరిశీలించి, వాటివల్ల ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎపిఒ షబ్బీర్, ఇసి ఓబులు, టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

పంచాయతీలను అభివృద్ధి చేయాలి

పుట్లూరు : మండలంలోని పంచాయతీలను అభివృద్ధి చేయాలని ఇన్‌ఛార్జి ఇఒఆర్‌డి మనోహర్‌బాబు సూచించారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి పంచాయతీలో సిసి రోడ్లు, సైడ్ కాలవలకు ఏర్పాటు చేయాలన్నారు. అలాగే గ్రామాలను శుభ్రంగా ఉంచాలన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

వైసిపి మండల కన్వీనర్‌కు సన్మానం



మండల కన్వీనర్‌ను సన్మానిస్తున్న వైసిపి నాయకులు

ఉరవకొండ : నూతనంగా ఎంపికైన వైసిపి విడపనకల్ మండల కన్వీనర్ కురుబ రమేష్‌ను డోనేకల్ గ్రామంలో వైసిపి నాయకులు గురువారం ఘనంగా సత్కరించారు. ఇందులో భాగంగా రమేష్‌కు పుష్పగుచ్చాలు అందజేసి శాలువా కప్పి సన్మానించారు. గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకూ పార్టీ బలోపేతానికి కలిసికట్టుగా పని చేద్దామన్నారు. సన్మానించిన వారిలో వైసిపి నాయకులు భరత్‌రెడ్డి, రాజశేఖర్, మడకశిర మారన్న, శేఖర్, తదితరులు ఉన్నారు.

నేరాలు ఘోరాలు

వృద్ధుడు ఆత్మహత్య

మృతిచెందిన గొల్ల ప్రసాద్

గుత్తి : మండలంలోని తొండపాడు గ్రామంలో గురువారం విషపు గుళికలు మింగి ఓ వృద్ధుడు ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. గ్రామానికి చెందిన గొల్ల ప్రసాద్ (70) మద్యానికి బానిసై మత్తులో విష గుళికలు మింగి అపస్మారక స్థితికి చేరుకున్నాడు. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం గుత్తి ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. అయితే అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

గడ్డివాములు దగ్ధం



కాలుతున్న గడ్డివాములు

గుత్తి : మండలంలోని అనగానిదొడ్డి గ్రామంలో గురువారం ప్రమాదవశాత్తు నిప్పంటుకుని గడ్డివాములు దగ్ధమయ్యాయి. గ్రామానికి చెందిన రైతులు కృష్ణయ్య, రామాంజనేయులు, రంగడు పశువుల కోసం నిల్వ ఉంచిన వరిగడ్డి, వేరుశెనగ పొట్టు వాములకు నిప్పంటుకుని మంటలు చెలరేగాయి. బాధిత రైతులు సమాచారం ఇవ్వడంతో ఫైర్‌ఇంజిన్ వచ్చి ఒకవామికి మంటలను అదుపు చేశారు. అయితే రాత్రి కావడంతో గడ్డివాముల్లో మంటలు చెలరేగుతున్నాయి. తద్వారా రూ.2 లక్షలు నష్టం వాటిల్లిందని రైతులు వాపోయారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

నిందితులు అరెస్టు

ఉరవకొండ : పట్టణంలోని కనకదుర్గ గోల్డ్ ఫైనాన్స్ కంపెనీలో నకిలీ అకౌంట్ సృష్టించి నకిలీ బంగారంతో లోన్లు మంజూరు చేసి రూ.56,62,940 కాజేసిన ముగ్గురు నిందితులను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు ఉరవకొండ అర్బన్ సిఐ మహానంది, ఎస్ఐ జనార్ధన్‌నాయుడు తెలిపారు. గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిఐ మాట్లాడుతూ కనకదుర్గ గోల్డ్ ఫైనాన్స్ సంస్థలో పనిచేస్తూ కంపెనీకి నష్టం కలిగించారని సంస్థ ఉద్యోగి కె.తిరుపాల్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు జనవరి 26న కేసు నమోదు చేశామన్నారు. కేసు దర్యాప్తులో భాగంగా మోసాలకు పాల్పడిన పల్లా ప్రశాంత్‌రెడ్డి, చాకలి వెంకటేశు, సాయిగారి రామాంజనేయులును మండలంలోని చిన్నముష్టూరు క్రాస్ వద్ద బుధవారం అరెస్టు చేసినట్లు తెలిపారు. నిందితులను గురువారం కోర్టు ముందు హాజరు పరిచినట్లు సిఐ తెలిపారు.

నిందితుల వివరాలను వెల్లడిస్తున్న సిఐ మహానంది

BEFORE THE HONOURABLE DEBTS RECOVERY TRIBUNAL
Gr & 1st Floor, Door No.31-31-21, Sri Narayana Bhavanam, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020.
Goverment Of India

OA.No. 894 / 2024

BETWEEN:
Union Bank of India, Rep by its Chief Manager, UFMB Branch, Autonagar, Vijayawada, Krishna Dist .....Applicant
And
Mrs Kapila Swathi Hamsa and Another ....Defendants

SUMMONS BY PAPER PUBLICATION FOR SHOWING CAUSE AS TO WHY THE RELIEFS PRAYED FOR SHOULD NOT BE GRANTED

To,
D1) Mrs. Kapila Swathi Hamsa, W/o Adusumilli Gopal Naidu, Flat No.201, City Homes, Sai Vihar, Secretariat Colony, Puppalaguda, Manikonda, Hyderabad, Telangana-500089. Also At: Mrs. Kapila Swathi Hamsa, W/o Adusumilli Gopal Naidu, D.No.5/32, Cherlopalli, Putluru, Middipalli, Ananthapuram Dist. AP. D2) Mr. Adusumilli Gopal Naidu, S/o A.Vengama Naidu, Flat No.201, City Homes, Sai Vihar, Secretariat Colony, Puppalaguda, Manikonda, Hyderabad, Telangana-500089. Also at: Mr. Adusumilli Gopal Naidu, W/o Adusumilli Gopal Naidu, D.No.5/32, Cherlopalli, Putluru, Middipalli, Ananthapuram Dist. AP.

Whereas the applicant has instituted an application under section 19 of the Recovery of debts due to banks and Financial Institutions Act, 1993 against you (Defendants 1&2) for recovery of sum of mentioned therein together with current and future interest and other reliefs. You are hereby summoned to appear and file written statement before this Tribunal at 10.30 am or at such time immediately thereafter according to the convenience of Tribunal on 08.04.2025 to answered the claim.
2. You are directed to collect the annexure on your appearance before the Tribunal.
3. If you intended to file any documents you may file the same with a list along with the written statement.
4. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a pleader/ Advocate duly instructed.
5. Take notice that in default of your appearance on the day mentioned herein before the proceedings will be heard and determine in your absence.
Given under my hand and Seal of the Tribunal on this the 12th day of February, 2025 At Visakhapatnam.

Signature of the Officer Authorized
Debts Recovery Tribunal, Visakhapatnam.

రోడ్డు నిబంధనలు పాటించాలి

వాహనాల తనిఖీల్లో పోలీసులు

డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న సిఐ యువరాజ్

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం

వాహనాల డ్రైవర్లు తప్పనిసరిగా రోడ్డు నిబంధనలు పాటించాలని సిఐ యువరాజ్ సూచించారు. గురువారం రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా ఆటో డ్రైవర్లకు పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు తమ వాహనాల్లో లైసెన్సులతోపాటు రికార్డులు, బీమాకు సంబంధించిన పత్రాలను ఉంచుకోవాలన్నారు. ప్రయాణికుల కుటుంబాలను దృష్టిలో ఉంచుకుని డ్రైవర్లు ప్రయాణికులను సురక్షితంగా గమ్యానికి చేర్చేలా చర్యలు చేపట్టాలన్నారు. మద్యం తాగి ఆటోలు నడపకూడదన్నారు.

యాడికి : జాతీయ భద్రతా మాసోత్సవాల్లో భాగంగా తాడిపత్రి ఎఎస్పీ రోహిత్‌కుమార్ చౌదరి ఆదేశాల మేరకు గురువారం మండల కేంద్రంలోని చెన్నకేశవ స్వామి ఆలయం వద్ద అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ ఈరన్న మాట్లాడుతూ పరిమితికి మించి ఆటోల్లో ప్రయాణికులను తరలించకూడదన్నారు. ఆటో నడుపుతున్నప్పుడు సెల్‌ఫోన్‌లో మాట్లాడటం, నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయకూడదన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వాహనదారుడితో మాట్లాడుతున్న ఎస్ఐ విజయ్‌కుమార్

శింగనమల : మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ ఎదుట గురువారం వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ విజయ్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా లైసెన్స్, ఆర్‌సి పత్రాలను ఉంచుకోవడంతోపాటు హెల్మెట్ ధరించాలన్నారు. అదేవిధంగా ఎక్కువ వేగంతో వెళ్లకూడదన్నారు. ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను తరలించకూడదన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ చిదంబరయ్య, కానిస్టేబుల్ ధను, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పుట్లూరు : మండల పరిధిలోని ఎస్.గూడూరు సమీపంలో ఎస్ఐ వెంకట నరసింహ ఆధ్వర్యంలో గురువారం వాహనాల తనిఖీ చేపట్టారు. ఇందులో భాగంగా అధిక లోడుతో వెళ్తున్న వాహనాలు, డ్రైవింగ్ లైసెన్స్, రికార్డులు లేని వాహనాలకు అపరాధ రుసుం విధించారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ రోడ్డుపై ప్రయాణించేటప్పుడు తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. అలాగే ఆటోల్లో అధిక మందిని తరలించకూడదన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రాజశేఖర్, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

బొమ్మనహాళ్ : మండలం కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ వద్ద పోలీసులు గురువారం వాహనాలు తనిఖీ చేపట్టారు. ఇందులో భాగంగా వాహనాల రికార్డులు, డ్రైవర్లను లైసెన్స్‌లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అధిక మంది ఆటోలో కూలీలను తరలిస్తుండగా గమనించి కిందికి దించారు. ఈ సందర్భంగా ఎస్ఐ నబిరసూల్ మాట్లాడుతూ వాహనదారులు పరిమితికి మించి ప్రయాణికులను తరలించవద్దన్నారు. అంతేగాకుండా డ్రైవర్లు తమ డ్రైవింగ్ లైసెన్స్‌తోపాటు వాహనాలకు సంబంధించిన రికార్డులను దగ్గరే ఉంచుకోవాలన్నారు.